నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

శనివారం 18 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 18, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES






కరీంనగర్, చొప్పదండి ప్రజా ఆశీర్వాద సభలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

# బీఆర్‌ఎస్‌దే విజయం

..మధ్యపేజీలో

జమ్మికుంట: ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం, అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ పాడి కౌశిక్‌రెడ్డి






మనం ప్రజలతో ఉన్నాం.. ప్రజలు మనతో ఉన్నారు

- 30న ఆ బాటలోనే నడుస్తరు
- ఎవరూ డౌట్ పడాల్సిన అవసరం లేదు
- మసీదులు తవ్వడమే రాజకీయమా..?
- ఒక్క మెడికల్ కళాశాల, ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయద్దు
- స్వార్థపరులు మత చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నరు.. జాగ్రత్త
- తెలంగాణ వెనుకబాటుకు కారణం కాంగ్రెస్సే
- ఆ పార్టీకి ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకోవడమే
- ప్రజల కోసం పుట్టిందే బీఆర్ఎస్
- కండ్ల ముందు అభివృద్ధిని చూడండి.. మన అభ్యర్థులను గెలిపించండి
- అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్
- కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్

'ఇప్పటికి సగం తెలంగాణలో నా పర్యటన పూర్తయింది. ఎక్కడికెళ్లినా అద్భుత స్పందన కనిపిస్తున్నది. ఎవరు ఏమన్నా.. ఎంత మొత్తుకున్నా.. కచ్చితంగా బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తది. అందులో మనకు ఏ డౌట్ అవసరం లేదు. మనం ప్రజలతో ఉన్నం.. ప్రజలు మనతో ఉన్నరు. 30 తారీఖున వాస్తవమేంటో చూపెడుతరు' అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, తన ప్రసంగంతో ప్రజలను చైతన్యం చేశారు. బీఆర్ఎస్ గెలుపు పక్కా అని స్పష్టం చేసిన అధినేత, యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తూనే బీజేపీని తూర్పారబట్టారు. ఉమ్మడి జిల్లాకు ఒక్క మెడికల్ కళాశాల, ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయవద్దని పిలుపునిచ్చారు. పదేళ్లలో చేసిన అభివృద్ధి కండ్ల ముందున్నదని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఎన్నికల వేళ ఆగమైతే కష్టాలు కొనితెచ్చుకున్నట్టే అవుతుందని, ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులైన గంగుల కమలాకర్, సుంకె రవిశంకర్, పాడి కౌశిక్‌రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

- కరీంనగర్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

## నేను మీ సేవకుడిని

.. 12లో



- మరోసారి ఆశీర్వదించండి..
- మీ కోసమే పనిచేస్తా.. మీ వెంటే ఉంటా
- కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతం
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- పాతగూడూర్, శానబండలో ప్రజా ఆశీర్వాద యాత్ర

వెల్గటూర్: మాట్లాడుతున్న ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

## ప్రతిపక్షాలది అధికార దాహం



రాయికల్: మాట్లాడుతున్న జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్,

- నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే • కాంగ్రెస్‌వన్నీ ఫేక్ హామీలే..
- 60 ఏండ్లు అధికారంలో ఉండి చేయనోళ్లు ఇప్పుడు చేస్తరా..?
- ఆరు గ్యారెంటీలు వట్టివే • బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి
- జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- రాయికల్‌లో కుల సంఘాలతో సమావేశం

## కొండగట్టు అభివృద్ధి బాధ్యత నాదే

.. 11లో

- రూ.వెయ్యి కోట్లతో తీర్చిదిద్దుతాం
- గోపాల్‌రావుపేట, గర్శకుర్తి మండలాలను ఏర్పాటు చేస్తాం
- సంక్షేమం.. అభివృద్ధిని చూడండి
- సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- చొప్పదండి ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

## నా జీవితం ప్రజలకే అంకితం

.. 11లో

- ప్రజాశీర్వాద సభలో చొప్పదండి అభ్యర్థి సుంకె రవిశంకర్